# ప్రజారోగ్య పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ నిరంతర కృషి

**కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి**



కోరుట్ల డిసెంబర్ 01 (వుదయం ప్రతినిధి) ప్రజారోగ్య పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ నిరంతర కృషి చేస్తుందని కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం పద్మశాలి భవనంలో 65 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 22 మంది మోతె బిందు సమస్యతో బాధ పడుతున్నట్లుగా గుర్తించారు ఉచిత శస్త్ర చికిత్స కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు ఒక్కొక్కరికి 20వేల రూపాయలు విలువ సర్జరీల ఉచితంగా చేయించి శస్త్ర చికిత్స అనంతరం వీరిని 3న ఉదయం తిరిగి కోరుట్లకు భద్రతగా తీసుకురానున్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్‌రెడ్డి కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి కోశాధికారి నల్ల గంగాధర్ లయన్స్ గుంటుక చంద్రప్రకాశ్ గుంటుక సురేష్ బాబు అజయేంధర్ రావు ఆడెపు మధు అల్లాడి ప్రవీణ్ ఉషాకిరణ్ మంచాల జగన్ స్వరాజ్ గుణాకర్ రెడ్డి మండలోజు రవీంధర్ కల్లెం గంగారెడ్డి బెజ్జంకి శ్రీనివాస్ రావు భూంరెడ్డి పాల్గొన్నారు ప్రజా సేవే లయన్స్ లక్ష్యంగా ప్రజలకు ఆరోగ్య సంరక్షణకు పునరంకితమై పని చేస్తామని లయన్స్ క్లబ్ నిర్వాహకులు పేర్కొన్నారు

# గడ్డం నారాయణరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజీవ్



జగిత్యాల డిసెంబర్ 01 (వుదయం ప్రతినిధి) జగిత్యాల మండల సీనియర్ నాయకులు గడ్డం నారాయణ రెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తూ గాయపడగా వారిని వారి స్వగృహం జగిత్యాలలో సోమవారం పరామర్శించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ పరామర్శలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో పాటు నాయకులు సురేందర్ రావు బాల ముకుందం కుసరి అనిల్ అంజన్న రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప దేవాలయంలో నిత్య అన్నదానం ప్రారంభం...



కోరుట్ల డిసెంబర్ 01 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ అయ్యప్ప దేవాలయంలో సోమవారం నిత్యాన్నదానం ప్రారంభించారు అయ్యప్ప దీక్ష స్వాములకు ఇంటి వద్ద బిక్ష ఏర్పాటు చేసుకొనే వీలు కాని వారు 4016 రూపాయలు చెల్లించినట్లయితే వారి గోత్రనామాలతో అర్చనలు చేసి స్వాములకు అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురు స్వామి తెలిపారు

ఈ సందర్భంగా సోమవారం కోరుట్ల పట్టణ వాస్తవ్యులు తోకల జనార్ధన్ పద్మ దంపతుల కుమారుడు చిరంజీవి రోహిత్ గో సేవ నిమిత్తం 3516 రూపాయలు చెల్లించారు

# వైభవంగా అయ్యప్ప పడిపూజ...



కోరుట్ల డిసెంబర్ 01 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కొత్త మున్సిపల్ వద్ద అయ్యప్ప అష్టాదశ కలశ మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు గూడెం గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమాచార్య వైదిక నిర్వహణలో బ్రహ్మన్నగారి శంకర్ శర్మ గురుస్వామి గట్ల ఆనంద్ గురుస్వామి ల ఆధ్వర్యంలో గుండేటి రమేష్ స్వామి 18వ దీక్ష సందర్భంగా అయ్యప్ప మెట్ల పూజ ధర్మ దండన స్వీకరణ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా గణపతి సుబ్రమణ్య స్వామి అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తులకు ఫల పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు భజన భక్తులను అలరించాయి ఈకార్యక్రమంలో గురు స్వాములు చిద్రాల నారాయణ సాయిరాం గోపాల్ మరి పెల్లి రవి గౌడ్ తోట రాజు గుండేటి ప్రసాద్ మచ్చ రాము గుండేటి మహాదేవ్ అయ్యప్ప దీక్ష స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# మొబైల్ ఫోన్ పోతే సంబదిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయండి...

***జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్***

***మొబైల్ ఫోన్ పోయిన చోరికి గురైనా www.ceir.gov.in సిఈఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి...***

***జిల్లా పరిధిలో పోగొట్టుకున్న చోరికి గురైన 28 లక్షల విలువ గల 136 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత...***


జగిత్యాల డిసెంబర్ 01 (వుదయం ప్రతినిధి) సెల్ ఫోన్ పోయిన చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సిఈఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అన్నారు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోగొట్టుకున్న చోరి గురైన 27 లక్షల విలువ గల 136 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సిఈఐఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు సిఈఐఆర్ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 3.5 కోట్ల విలువ గల 1548 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందన్నారు సెల్ ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని సిఈఐఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తి గత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు ఇది వ్యక్తి గత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు దొంగిలించిన ఫోన్లను నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ సిఈఐఆర్ వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐఎంఈఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలన్నారు అదే విధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్ లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు ఈ సందర్భంగా సాంకేతిక ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ సిఈఐఆర్ టీం ఆర్ఎస్ఐ కృష్ణ




హెడ్ కానిస్టేబుల్ మహమ్ముద్ కానిస్టేబుల్ లు అజర్ లను జిల్లా ఎస్పీ అభినందించారు ఈ సందర్భంగా బాధితులు తమ యొక్క ఫోన్ పోయినా విధానాన్ని వారు ఫోన్ పోయినప్పుడు అవలంబించిన విధానాన్ని తెలియజేశారు సాంకేతికను ఉపయోగించి పోయిన సెల్ఫోన్లను తిరిగి కనిపెట్టి తమకు ఇచ్చినందుకు బాధితులు ఎస్పీ కి ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు లిబస్టాండ్‌లో ఛార్జింగ్‌కు పెట్టిన మొబైల్ దొంగతనం పోలీసుల చర్యతో రికవరీలిజగిత్యాల పట్టణానికి చెందిన జ్యోతి తన అత్తవారింటికి వెళ్లేందుకు స్థానిక బస్టాండ్‌కు వచ్చింది ప్రయాణానికి ముందు తన మొబైల్ ఫోన్‌ను ఛార్జింగ్ కు పెట్టి అక్కడే వేచి ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్‌ను దొంగిలించారు ఫోన్ కనిపించకపోవడంతో జ్యోతి తన అన్న సురేష్ కు విషయం తెలియజేసింది వెంటనే అతడు పట్టణ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి ఫిర్యాదు చేశారు ఫిర్యాదు అందుకున్న పోలీసులు వెంటనే స్పందిస్తూ ఫోన్‌కి సంబంధించిన ఐఎంఈఐ వివరాలను సేకరించి సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రాకింగ్ ప్రారంభించారు సాంకేతిక ఆధారాలతో ఫోన్ ను ట్రేస్ చేసిన పోలీసులు దొంగిలించబడిన మొబైల్‌ను స్వాధీనం చేసుకుని బాధితురాలు జ్యోతి అన్న కి కి తిరిగి అందజేశారు తన చెల్లి కి ఎంతో విలువైన ఫోన్‌ను తిరిగి అందించినందుకు లక్ష్మణ్ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ సిఈఐఆర్ టీం ఆర్ కృష్ణ హెడ్ కానిస్టేబుల్ మహమ్ముద్ కానిస్టేబుల్ లు యాకూబ్ ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు

# మ్యాదరి సంఘం నూతన అధ్యక్షులుగా చిలువేరి విజయ్

**ఉపాధ్యక్షులుగా మోహన్**



కోరుట్ల డిసెంబర్ 01 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మ్యాదరి సంఘం నూతన కార్యవర్గం సోమవారం ఏర్పాటయింది ఇందులో భాగంగా నూతన అధ్యక్షులుగా చెలివేరి విజయ్ ఉపాధ్యక్షులుగా మోహన్ లు ఎన్నికయ్యారు నూతన అధ్యక్షులుగా ఎన్నికైన చిలివేరి విజయ్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మోహన్ లకు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో తమకు ఈ పదవి కట్టబెట్టిన సంఘ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ సంఘ సభ్యులకు ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు

# గ్రామ పంచాయితీ నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలన...

**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**

**నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు...**









జగిత్యాల డిసెంబర్ 01 (వుదయం ప్రతినిధి) రెండవ విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా రాయికల్ మండలంలోని ఆలూరు సారంగాపూర్ మండలంలోని లచక్కపేట గ్రామంలోని సర్పంచ్ ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి నామినేషన్ల ప్రక్రియను అక్కడ అధికారులతో అడిగి తెలుసుకుని నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తులను పంపవద్దని అన్నారు అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఎస్పి అశోక్ కుమార్ తో పాటు డీఎస్పీ రఘు చందర్ రూరల్ సీఐ సుధాకర్ ఎస్ఐ లు సుదీర్ రావు గీత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎయిడ్స్ కు చికిత్స కంటే నివారణే మేలు...

**యువత ఎట్టి పరిస్థితుల్లో ఎయిడ్స్ బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి...**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్**

జగిత్యాల డిసెంబర్ 01 (వుదయం ప్రతినిధి) సోమవారం రోజున ప్రతి సంవత్సరం డిసెంబర్ 1వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్ మీదుగా గవర్నమెంట్ మెడికల్ కాలేజీ వరకు ర్యాలీ నిర్వహించారు ఇట్టి ర్యాలీని కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా



అదనపు కలెక్టర్ బి రాజా ఈ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి చికిత్స కంటే నివారణే మేలని తెలిపారు దేశంలో 140 కోట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి దేశ వ్యాప్తంగా సోమవారం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దీంట్లో భాగంగానే జిల్లాలో ర్యాలీని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు జిల్లా ప్రజలందరికీ ముఖ్యంగా యువత ఎట్టి పరిస్థితుల్లో ఈ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని మిమ్మల్ని మీరు కాపాడుకుంటూ మీ కుటుంబాన్ని కాపాడాలని సూచించారు సమాజాన్ని ప్రభుత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత మీపై ఉందని అదే విధంగా మీ వ్యక్తి గత ఆరోగ్యం కూడా కాపాడుకోవాలని సూచించారు అనంతరం మెడికల్ కాలేజీలోని ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్ కుమార్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సుపరెండెంట్ డాక్టర్ ఎం జి కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు జిల్లా ఎయిడ్స్ క్షయ వ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూఎయిడ్స్ వ్యాధి వాటి యొక్క లక్షణాల గురించి ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలని సూచించారు మన జిల్లాలో దాదాపు 2573 మంది వరకు వ్యాధిగ్రస్తులకు ఏ ఆర్ టి చికిత్స అందిస్తున్నామని తెలిపారు ఈ సంవత్సరంలో 83 మంది ఎయిడ్స్ బారిన పడ్డారని అందులో 6 గురు గర్భవతులకు డెలివరీ చేశామని తెలిపారు అనంతరం క్విజ్ కాంపిటీషన్ ఎస్సే రైటింగ్ లలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు పలువురు వక్తలు ఎయిడ్స్ వ్యాధి గురించి విపులంగా చర్చించారు మెరుగైన వైద్య సేవలు అందించిన సిబ్బందికి కూడా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్ ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి కోశాధికారి డాక్టర్ సుధీర్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వైద్య సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పట్టణ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తా...

**రోగం వచ్చిన తర్వాత చికిత్స కన్నా ముందస్తు జాగ్రత్తలు ముఖ్యం...**

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

జగిత్యాల డిసెంబర్ 01 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 11వ వార్డులో 11 లక్షల నిధులతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు సోమవారం భూమి పూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం జగిత్యాల పట్టణ 11వ వార్డు గాంధీనగర్ లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి ఓపీ రిజిస్టర్ పరిశీలించి మందులు ల్యాబ్ రిపోర్టులు సదుపాయాలు వివరాలు అడిగి తెలుసుకునీ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వ్యాధి గ్రస్తులకు ప్రజలకు నిత్యం ఎయిడ్స్ వ్యాధి పై తీసుకుంటున్న అవగాహన చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ గాంధీనగర్ ప్రైమరీ స్కూల్ ను సందర్శించి మౌలిక సదుపాయాలు గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఎయిడ్స్ వ్యాధి నివారణకు ప్రభుత్వం అనునిత్యం ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఉందని ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు వైద్యులు చికిత్స అందించడం అభినందనీయమన్నారు ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులు కూడా వారి వ్యాధి గురించి వైద్యులకు తెలియజేయడం వల్ల ముందస్తు జాగ్రత్తలు చేపడతారు వారికి చికిత్స చేసిన వైద్య పరికరాలు ఇతరులకు వాడరు ఎయిడ్స్ మహమ్మారి వల్ల ఎన్నో కుటుంబాలు విచ్ఛిన్నం అయ్యాయని ఎయిడ్స్ రోగులను సమాజం నుండి దూరం చేయకుండా ప్రజలు మద్దతుగా ఉండాలని ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని అంటించుకొనే వ్యాధి అని అన్నారు గాంధీనగర్ చింతకుంట వద్ద బాబు జగ్జీవన్ పార్కు అభివృద్ధి కి కృషి చేస్తానన్నారు జగిత్యాల కు అత్యదిక పల్లె దవాఖానా లు బస్తీ దవాఖాన లు మంజూరు చేయటం జరిగిందని జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని రాష్ట్రంలోనే అత్యధిక నిధులు జగిత్యాలకు మంజూరు చేయటం జరిగిందని పట్టణంలో ప్రతి వార్డులో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో డిఈ ఆనంద్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి







నాగభూషణం మాజీ కౌన్సిలర్ లు బాలే శంకర్ డిష్ జగన్ పంబాల రాము పద్మావతి పవన్ నాయకులు దుమాల రాజ్ కుమార్ శరత్ రావు పోతునుక మహేష్ ఉప్పరి రెడ్డి నక్క గంగాధర్ శ్రీనివాస రాజేష్ శ్యామ్ క్రాంతి సంకే మహేష్ మున్సిపల్ సిబ్బంది వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలన..

**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి... అధికారులకు ఆదేశాలు...**



జగిత్యాల డిసెంబర్ 01 (వుదయం ప్రతినిధి) ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా తేదీ 01 12 2025 సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 5 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పగడ్బందీగా చేపట్టాలి...

**కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలి...**
**అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత**



జగిత్యాల డిసెంబర్ 01 (వృదయం ప్రతినిధి) ధాన్యం కొనుగోలు ప్రక్రియ పగడ్బందీగా చేపట్టాలని కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అలసత్వం వహించకూడదని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత తెలిపారు సోమవారం జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ ధర్మారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియ చాలా పగడ్బందీగా జరగాలని రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు రవాణా గోనె సంచుల విషయంలో ఎక్కడ పొరపాటు దొర్లినా వెంటనే సమస్యను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు కొనుగోలు కేంద్రాల్లో సన్న దొడ్డు రకం ధాన్యం 17 శాతం తేమ ఉన్నా కొనాల్సిందేనని స్పష్టం చేశారు ధాన్యం తూకమైన వెంటనే రైతుకు రసీదు ఇవ్వాలని ఆ తర్వాత ధాన్యం తరలింపు విషయంలో రైతుకు ఎలాంటి సంబంధం ఉండదని మిల్లుకు తరలించే బాధ్యత పౌర సరఫరాల వ్యవసాయ శాఖ అధికారులదేనని స్పష్టం చేశారు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలన్నారు రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ తహసిల్దార్ సివిల్ సప్లై అధికారులు సెంటర్ ఇంచార్జులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నూతన ఫంక్షన్ హాల్ ప్రారంభం...

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



కోరుట్ల డిసెంబర్ 01 (వృదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ సాయి మల్లికార్జున ఫంక్షన్ హాల్ ను సోమవారం ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈసందర్భంగా నిర్వాహకులకు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస తో పాటు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంగ్ర నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదా నాయకులు కార్యకర్తలు శ్రీ సాయి మల్లికార్జున ఫంక్షన్ హాల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో బారిగా చేరికలు...

**స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు...**
**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**మేడిపల్లి మండలంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీలో చేరికలు...**
**పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



కోరుట్ల డిసెంబర్ 01 (వృదయం ప్రతినిధి) మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామనికి చెందిన మాజీ సర్పంచ్ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కాచర్ల సురేష్ నాయకులు శేరు భూమేష్ మునుగోరి నారాయణ మహేష్ నాగభూషణ్ నరేష్ లు సోమవారం ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని నూతనంగా పార్టీలో చేరిన నాయకులకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ సిటిజన్స్ డిమాండ్లు పరిష్కరించాలి...

**టాస్కా జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్**



జగిత్యాల డిసెంబర్ 01 (వృదయం ప్రతినిధి) తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ డిమాండ్లు సత్వరం పరిష్కరించాలని జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు సోమవారం జిల్లా కేంద్రంలోని టాస్కా కార్యాలయంలో అయన విలేకరులతో మాట్లాడారు సీనియర్ సిటిజన్స్ సమస్యలు పరిష్కారం సంక్షేమం కోసం రాష్ట్ర స్థాయిలో సీనియర్ సిటిజన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని హెల్ప్ లైన్ ను ప్రభుత్వమే నిర్వహించాలని సీనియర్ సిటిజన్స్ కు రాష్ట్రంలో ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలని సోమవారం మొదలైన పార్లమెంట్ శీతాకాలం సమావేశాల్లో 2019 లో వయోవృద్ధుల రక్షణ పోషణ చట్టంలో చేసిన సవరణ ల బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారి వెళముల ప్రకాష్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి హన్మంత్ రెడ్డి ధర్మపురి నియోజకవర్గం అధ్యక్షులు కే గంగాధర్ కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు వొజ్జెల బుచ్చిరెడ్డి గొల్లపల్లి అధ్యక్షులు వీరారెడ్డి జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బి రాజేశ్వర్ సంయుక్త కార్యదర్శి ఎండీ యాకూబ్ బొబ్బటి కరుణ రాధ తదితరులు పాల్గొన్నారు

# పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లు సమయస్ఫూర్తిగా వ్యవహరించాలి...

**ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలి...**
**జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి కలెక్టర్ బి సత్య ప్రసాద్**



జగిత్యాల డిసెంబర్ 01 (వృదయం ప్రతినిధి) సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల విధులు బాధ్యతలపై సూక్ష్మ పరిశీలకులకు సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల సూక్ష్మ పరిశీలకుల (మైక్రోఅబ్జర్వర్లు) పాత్ర కీలకమని వారు ఇచ్చే నివేదిక ఆధారంగానే రీపోలింగ్ కు ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు సూక్ష్మ పరిశీలకులు వ్యవహరించాల్సిన పలు అంశాలపై సమగ్రంగా వివరించారు పోలింగ్ కేంద్రం లోపల అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా? లేదా అనే విషయాన్ని చెక్ లిస్ట్ ఆధారంగా పరిశీలించి నిర్ధారించుకోవాలన్నారు జిల్లాలో 3,536 పోలింగ్ స్టేషన్లకు గాను 110 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు పోలింగ్ కు ఒక రోజు ముందుగానే పోలింగ్ కేంద్రాలను మైక్రో అబ్జర్వర్లు చేరుకోవాలని ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించాలని మధ్యాహ్నం 1వరకు పోలింగ్ నిర్వహించాలని ప్రభుత్వం జారీ చేసిన 13 రకాల గుర్తింపు కార్డులను ఓటు హక్కు వినియోగించుకోవడానికి అనుమతించాలని సూచించారు మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు పోలింగ్ కేంద్రాలలో బ్యాలెట్ బాక్సులను కిటికీల దగ్గర కనబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు నిర్ణీత సమయంలోపు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వస్తే వారికి టోకెన్ లు ఇచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లు సమయస్ఫూర్తిగా వ్యవహరించాలని ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు ఎన్నికల సాధారణ పరిశీలకులు జి రమేష్ ఎన్నికల పోలింగ్‌లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకమన్నారు సూక్ష్మ పరిశీలకులు సాధారణ పరిశీలకుడి అధీనంలో పని చేస్తారని నిష్పక్షపాతంగా పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించాలన్నారు ఎన్నికల కమిషన్ నిబంధనలను అతిక్రమిస్తున్నారా? అనే విషయాలను పరిశీలించాలన్నారు మాక్ పోలింగ్ నిర్వహణ ఓటర్ల గుర్తింపును ఓటరు కార్డులు నిర్దేశించిన కార్డుల ప్రకారం జరుగుతుందా అనే విషయాలను పరిశీలించాలన్నారు ఎన్నికల వ్యయ పరిశీలకులు మనోహర్ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చుల నమోదులో తేడాలు లేకుండా చూసుకోవాలని సూచించారు అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం మీద నమ్మకంతో ఓటరు ఓటు వేయడానికి వచ్చినప్పుడు వారిని నిరుత్సాహ పర్చకుండా అతని ఓటును వినియోగించుకునేలా సహకరించాలని తెలిపారు పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లు చాకచక్యంగా వ్యవహరించాలని పోలింగ్ కౌంటింగ్ జరిగే సమయంలో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా ప్రశాంతగా నిర్వహించాలని సూచించారు అనంతరం బ్యాలెట్ బాక్స్ ను ఉపయోగించే విధానం గురించి డెమో నిర్వహించడం జరిగింది ఈ శిక్షణ కార్యక్రమంలో డీపీఓ రఘువరన్ జిల్లా నోడల్ అధికారులు నరేష్ రామ్ రవికుమార్ మైక్రో అబ్జర్వర్లు జిల్లా ఎన్నికల విభాగం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గీతా జయంతి వేడుకలు...




కోరుట్ల డిసెంబర్ 01 (వృదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డులో గల గ్లోబల్ హైట్స్ హైస్కూల్లో గీతా జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ శ్రీ విశాఖ తీర్థ స్వామి విచ్చేసి మాట్లాడుతూ భగవంతుని వాక్కు భగవద్గీత అని జగద్గురు శ్రీకృష్ణ పరమాత్మ మానవ కళ్యాణానికి ఇచ్చిన సందేశమే శ్రీమద్ భగవద్గీత అన్నారు ఇట్టి కార్యక్రమానికి విశేషాలు అతిథులుగా మంచాల జగన్ వోడ్నాల రామారావు దంపతులు కాన్దేశ్ లక్ష్మీనారాయణ చింత సూర్యనారాయణ ప్రసాద్ డైరెక్టర్ గట్ల ప్రకాష్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విలువలతో కూడిన విద్య అందిస్తే సమాజం సుఖసంతోషాలతో ఉంటుందన్నారు కరస్పాండెంట్ లక్ష్మీ ఈ విద్యా సంవత్సరంలో కంఠస్థం చేయించిన మొదటి అధ్యాయంలోని శ్లోకాలను సామూహికంగా పిల్లలతో పారాయణం చేయించారు ఈ సందర్భంగా మంచాల జగన్ రామారావు భగవద్గీత పుస్తకాలను విద్యార్థులందరికీ పంపిణీ చేశారు

# రెండవ రాండమైజేషన్ ప్రక్రియ...

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల డిసెంబర్ 01 (వృదయం ప్రతినిధి) గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి బి సత్యప్రసాద్ సోమవారం జనరల్ అబ్జర్వర్ రమేష్ తో కలిసి రెండవ రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిష్పక్షపాతంగా సాగాలనే ఉద్దేశంతో ఈ రాండమైజేషన్ చేపట్టినట్లుగా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ జిల్లా నోడల్ అధికారులు రఘువరన్ మదన్మోహన్ రేవంత్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఎయిడ్స్ పై ఎన్ సి సి క్యాడెట్ల అవగాహన ర్యాలీ




హనుమకొండ, డిసెంబరు 01 (వృదయం జిల్లా ప్రతినిధి) :స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండలో ఎన్ సి సి ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే సందర్భంగా ర్యాలీని నిర్వహించి, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ఎన్ సి సి క్యాడెట్స్ స్థానిక పౌరులకు ర్యాలీ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి మాట్లాడుతూ హెచ్ఐవి సంక్రమణం, వ్యాధి వ్యాప్తి, లక్షణాలు, చికిత్స, నివారణ గూర్చి చెప్పి, దీని పట్ల ప్రతి:క్షణం అప్రమత్తంగా ఉండాలని, క్షణికావేశంలో చేసే చిన్న తప్పు వల్ల జీవితాంతం శిక్ష పడుతుందని విద్యార్థినిలు క్రమశిక్షణతో చదువుకొని మంచి జీవితాన్ని గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీ సి కేర్ టేకర్ ఆఫీసర్ డా. బండారి సువర్ణ మరియు ఎన్ సి సి క్యాడెట్స్ పాల్గొనడం జరిగింది.

# వడ్డేపల్లి అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఉంచుతా!

**1.65 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే నాయిని**



హనుమకొండ, డిసెంబర్ 01 (వృదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ పశ్చిమ నియోజకవర్గం.ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వడ్డేపల్లి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.సోమవారం రోజున 60 వ డివిజన్ వడ్డేపల్లి లోనో ముదిరాజ్ కాలనీ,ముస్లిం కాలనీలో ఎస్ బి హెచ్ బ్యాంక్ కాలనీలో సుమారు 1.65 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణాలు,సీసీ డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన మరియు పూర్తి అయినా సీసీ రోడ్లను ప్రారంభించారు.ఆయా కాలనీలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే నాయిని, స్థానిక ప్రజలను,కాలనీ పెద్దలను మమేకం చేస్తూ పర్యటన చేశారు.అనంతరం నాయిని మీడియాతో మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగిన వెంటనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి నిధులు విడుదల చేస్తున్నారని అన్నారు.ఎక్కడ కూడా అభివృద్ధి పనుల్లో ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి ముఖ్యమైన ఎజెండా గా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.కొన్ని ప్రాంతాల్లో ప్రజల సహాయ సహకారాలు అవసరమని కొద్దిపాటి ఓర్పుకు అందరికీ అభివృద్ధి ఫలాలు అందుతాయని గుర్తు చేశారు.ఇప్పటికే 70-80 శాతం మేర పనులు పూర్తయ్యాయని రానున్న రోజులలో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.పదేళ్లు అధికారంలో ఉండి వడ్డేపల్లిలో కనీస అభివృద్ధి పనులు చేయకపోవడం వారి అసమర్థతకు నిదర్శనం అని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అనతికాలంలోనే మాజీ ప్రతినిధులు కాలనీలను సైతం అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్,మాజీ కార్పొరేటర్ నాగరాజు,దివిజన్ అధ్యక్షులు పున్నం,నాయకులు సమ్మయ్య,సుధాకర్,రవీందర్,మేరీ,విజయ్,నవీన్ మరియు అధికారులు,కాలని పెద్దలు పాల్గొన్నారు.

# మల్లాపూర్ ఏడీఈ గా జక్కుల అమరేందర్



కోరుట్ల డిసెంబర్ 01 (వృదయం ప్రతినిధి) మల్లాపూర్ ఏడీఈ గా జక్కుల అమరేందర్ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు టీ జీ ఎన్ పీ డీ సీ ఎల్ ప్రమోషన్లలో భాగంగా మెట్‌పల్లి టౌన్%-%1లో ఏఈ గా పని చేస్తున్న జక్కుల అమరేందర్ సోమవారం మల్లాపూర్ విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజినల్ ఇంజినీర్ (ఏడిఈ) గా అధికార బాధ్యతలు స్వీకరించారు నూతన ఏడీఈ గా బాధ్యతలు చేపట్టడానికి వచ్చిన జక్కుల అమరేందర్ ను మల్లాపూర్ సబ్ డివిజన్ సిబ్బంది ప్రజాప్రతినిధులు విభాగాల అధికారులు అభినందిస్తూ పుష్పగుచ్ఛాలు అందజేశారు ఈ సందర్భంగా ఏడీఈ గా బాధ్యత చేపట్టిన అమరేందర్ మాట్లాడుతూ మల్లాపూర్ సబ్ డివిజన్ లో విద్యుత్ సేవలను మరింత బలోపేతం చేయడం వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం నాణ్యత ప్రమాణాలతో పని చేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు సబ్ డివిజన్ అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేస్తామన్నారు వినియోగదారుల ప్రజా సహచర సిబ్బంది సహకారాన్ని కొనసాగించాలని కార్యాలయ కార్యకలాపాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడమే ధ్యేయమని పేర్కొన్నారు నూతనంగా బాధ్యతల్లో విజయాలు సాధించాలని అమరేందర్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు

# బాలికలు కష్టపడి చదవకుండా ఇష్టపడే చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయం సందర్శన.**
**జనరల్ ఈక్విటీ కోఆర్డినేటర్ ఫ్లోరెన్స్.**



ఖానాపురం, డిసెంబరు 1 (వృదయం ప్రతినిధి): బాలికలు కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జనరల్ ఈక్విటీ కోఆర్డినేటర్ ఫ్లోరెన్స్ తెలిపారు. మండలంలోని అశోక్ నగర్ గ్రామంలోని కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంను జీఈసీఓ సందర్శించారు. గురుకుల విద్యాలయం రిజిస్టర్లను బాలికల హాజరు పట్టికను విద్యార్థులు చదువుతున్న పనితీరును ఉపాధ్యాయులు విద్యార్థులకు చేస్తున్న విద్యా బోధనపై క్షుణంగా పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మధ్యాహ్న భోజనానికి సంబంధించిన సరుకులని తదితర వస్తువులను క్షుణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. అనంతరం ఉపాధ్యాయ బృందానికి ఫ్లోరెన్స్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి డి శ్రీదేవి గురుకుల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ మేనక ఉపాధ్యాయ బృందము సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.